ఈనాడు

27-9-2015 Khairatbad zone

# ఆకట్టుకున్న తోలు బొమ్మలాట



బొమ్మలాటతో వినాయక నేపథ్యంపై ప్రదర్శన

**బంజారాహిల్స్, న్యూస్‌టుడే:** వినాయకుని ఇతివృత్తంతో ప్రదర్శించిన తోలు బొమ్మలాట వీక్షకులను ఆకట్టుకొంది. స్ఫూర్తి థియేటర్ ఫర్ ఎడ్యుకేషనల్ పపెట్రీ బృందం ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని సాంస్కృతిక కళావేదిక లామకాన్‌లో శనివారం రాత్రి 'గణేశ ఎలిఫెంట్ హెడెడ్ గాడ్' పేరిట తోలు బొమ్మలాట' ప్రదర్శించారు. స్ఫూర్తి థియేటర్ డైరెక్టర్ పద్మిని పర్యవేక్షణలో ప్రకాష్ గజానంద్ యశస్విని పూజ లయ స్రవంతి తదితరుల సహకారంతో ఈ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా స్ఫూర్తి థియేటర్ అధ్యక్షుడు రఘు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో ఎంతో ప్రాచుర్యం పొందిన తోలుబొమ్మలాటను పట్టణ ప్రాంత ప్రజలకు చేరువ చేసేందుకే ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.